DD9 వార్త

తెలుగు దినపత్రిక

బుధవారం, అక్టోబర్ 22, 2025


## ఇవి రోడ్లేనా ఎమ్మెల్యే గారు!

- గెలిచి రెండేళ్లు కావస్తున్న రహదారులను పట్టించుకోని పరిస్థితి..
- గుంతల రోడ్లపై ప్రయాణించలేక వాహన చోదకుల ఇబ్బందులు..
- మణుగూరు శివారులో పారేసిన చెత్త చెదారంతో గుంతలు నింపిన వైనం
- ప్రతిపక్షాలు ప్రశ్నించిన, వార్తా కథనాలు రాసిన పట్టించుకోని ప్రభుత్వం

5 లో





# ఇదేనా రాము నీ నిర్వాకం

## ఫ్యామిలీ రెస్టారెంట్ మాటున అక్రమ వ్యాపారం

2 లో



- అనుమతులు లేకుండా అధిక రేట్లతో అమ్మకం
- జోరుగా మద్యం విక్రయం
- చోద్యం చూస్తున్న అధికారఘనం
- మందు మాట సరే ఫుడ్ లైసెన్స్ కూడా లేదంటా
- అయినా ఇప్పటి వరకు ఏ అధికారి సీజ్ చెయ్యలేదు
- ఏందయ్యా నీ అరాచకం

ధనార్జనే ధ్యేయంగా ఫ్యామిలీ రెస్టారెంట్ మాటున అక్రమ వ్యాపార అవినీతి దందాను చూస్తే ఎంతటి వారైనా హవ్వ ఇదేం పాడు పని "ఇదేనా రాము నీ నిర్వాకం" అని ముక్కున వేలేసుకోక తప్పదంటున్నారు కొందరు, పేరుకేమో శ్రీ రామ నామం చేసేదేమో అక్రమ మద్యం వ్యాపారం అన్ని అనుమతులు ఉంటేనే ఇలాంటి రెస్టారెంట్లు నడపాలంటే కష్టం అయ్యే తరుణంలో ఎటువంటి అనుమతులు లేకుండా శ్రీ రాము ఫ్యామిలీ రెస్టారెంట్ చేస్తున్న దందాకు అధికారులు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారనే విమర్శలకు ఆద్యం పోసినట్టుగా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమౌతున్నాయి. దీంతో ఆ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా సాగుతూ లక్షలు గడిస్తుంటే వారి వద్దకు వెళ్లిన కొనుగోలు దారులకు మాత్రం జేబుకు చిల్లు పడి రోడ్డు న పడుతున్నారు. అసలే జాతీయ రహదారి పక్కనే ఈ వ్యాపారం సాగుతుండడంతో వాహన దారులు కూడా ఇక్కడకు వచ్చి మద్యం సేవిస్తు వాహనాలు నడపడంతో యాక్సిడెంట్లు సైతం జరుగుతున్న దాఖలాలు ఉన్నాయంటున్నారు ఈ ప్రాంత వాసులు. జోరుగా మద్యం అమ్మకాలు సాగిస్తూ అనధికారంగా అక్రమ వ్యాపారాన్ని నడుపుతూ ఇష్టం వచ్చిన రేట్లు పెట్టి వారు పెట్టినదే శాసనంగా అమలు చేస్తూ అధిక రేట్లతో విక్రయిస్తున్నారని ఆరోపణలు శ్రీ రాము ఫ్యామిలీ రెస్టారెంట్ పై బలంగా వస్తున్న నేపథ్యంలో డిడి9 వార్త ప్రత్యేక కథనం.

- మంగపేట, (డిడి 9 వార్త)



## మేధావులతో కవిత భేటీ

- జనం బాట కార్యక్రమానికి సన్నాహాలు.. 25న ప్రారంభం..
- ప్రజా స్వరాన్ని ప్రభుత్వానికి చేరవేయడమే లక్ష్యం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

9 లో

## బాణాసంచా దుకాణాల్లో అధికారి దందా

- చలానా 800, తీసుకున్న లంచం 1500
- 18 షాపులకు 27వేలు వసూలు
- అనధికార దుకాణాలపై వేలల్లో దోపిడి..
- ఉన్నతాధికారులు ఫైర్ ఆఫీసర్ పై దృష్టి సారించాలి..

4 లో



## డాక్టర్ల నిర్లక్ష్యానికి బలైన పసి ప్రాణం

- స్కానింగ్ మిషన్ ఉన్నా... డాక్టర్ లేరు
- సింగరేణి ఆస్పత్రి వైఫల్యం బహిర్గతం

5 లో





# ఇదేనా రాము నీ నిర్వాకం



## ఫ్యామిలీ రెస్టారెంట్ మాటున అక్రమ వ్యాపారం

- అనుమతులు లేకుండా అధిక రేట్లతో అమ్మకం
- జోరుగా మద్యం విక్రయం
- చోద్యం చూస్తున్న అధికారఘనం
- మందు మాట సరే ఫుడ్ లైసెన్స్ కూడా లేదంటా
- అయినా ఇప్పటి వరకు ఏ అధికారి సీజ్ చెయ్యలేదు
- ఏందయ్యా నీ అరాచకం

**మంగపేట, అక్టోబర్ 21 (డిడి 9 వార్త):** మండల పరిధిలోని కమలాపురం హైవే పక్కన రాము ఫ్యామిలీ రెస్టారెంట్ (రాము రుచి ధాబా) అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దాబా నడపాలంటే గ్రామపంచాయతి లైసెన్సు అలాగే ఫుడ్ లైసెన్సు తప్పని సరిగా తీసుకోవాలని ఇవన్నీ ఏమి లేకుండానే ఈ దాబా నడుపుతున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి పంచాయతీ అధికారులకు తెలిసినా కూడా తెలవనట్టు వ్యవహరించడం వెనుక అంతర్యమేమి టో వారికే తెలియాలని కొందరు అభిప్రాయపడతున్నారు,సామాన్య ప్రజలనుండి పన్నులు ముక్కు పిం డి వసూలు చేసే అధికారులు ఈ దాబాల పై అం త ప్రేమ ఎందుకు చూపిస్తున్నారు సర్వత్రా చర్చ జరు గు తుంది . ధాబా ఏర్పాటు కోసం గతంలో షెడ్డు ఏర్పాటు చేశారు దీనికి ఎలాంటి పంచాయతీ అనుమతులు తీసుకోకుండానే కొన్ని నెలల నుండి దాబా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది . నేషనల్ హైవే పక్కన పూర్తిగా అనుమతులు లేకుండానే యదేచ్చగా దాబా నిర్వహి స్తుంటే నిత్యం మండలానికి వెళ్లే అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం వెనుక అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోప ణలు కూడా వస్తున్నాయి.

## దాబాల్లో జోరుగా మద్యం విక్రయాలు సిట్టింగ్ లు

పగలూ రాత్రి అనే తేడా లేకుండా ధాబాల్లో మద్యం సిట్టింగ్ లు నిర్వహిస్తున్నారు. దీనివలన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలకు దాబాల్లో మద్యం సిట్టింగ్ లే కారణమని ఆరోపణలు ఉన్నాయి. దాబాల్లో మద్యం తాగడానికి ఎలాంటి అనుమతులు లేవు. గత కొన్ని సంవత్సరాలుగా దాబాల్లో మద్యాన్ని పూర్తిగా నిషేధించారు. కానీ, ఈ మధ్య కాలంలో దాబాల్లో జోరుగా మద్యం సిట్టింగ్ లు కొనసాగుతున్నాయి. దాబాల నిర్వాహకులు స్థానిక గ్రామాల్లో ఉన్న మద్యం దుకాణాల నుంచి మద్యాన్ని తీసుకొస్తున్నట్లు సమాచా రం. అంతే కాకుండా కొంత మంది వాహనదారులు మద్యం బాటిళ్లను బయట నుంచి తెచ్చుకొని తాగుతున్నారు. ఆ తర్వాత వారు మద్యం మత్తులో వాహనాలను అతివేగంతో జాతీయ రహదారిపై నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ ప్రమాదాలలో ప్రాణనష్టం జరగడమే కాకుండా అనేక మంది క్షతగ్రాతులు అవుతున్నారు.

## అంతంతమాత్రంగానే సంబంధిత అధికారుల తనిఖీలు

దాబాల్లో మద్యం సిట్టింగ్ లు గానీ, మద్యం అమ్మకాలు గానీ లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే. కానీ రాష్ట్ర రహదారికి పక్కన ఉన్న దాబాల్లో సంబంధిత అధికారులు అడపాదడపా తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నట్లు దాబాలోకి సంబంధిత అధికారులు తనిఖీలకు వేళ్తే ముందుగానే సమాచారం వారికి చేరవేస్తున్నారని తెలుస్తోంది దీంతో దాబాల నిర్వాహకులు అప్రమత్తం అవుతున్నారని రాత్రి సమయాల్లో దాబాల నిర్వాహకులు మద్యం సిట్టింగ్ లను జోరుగా కొనసాగిస్తున్నట్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని, చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. దాబాల నిర్వాహకులు ఇచ్చే మామూళ్లకు ఆయా శాఖల అధికారులు తలొగ్గుతూ సక్రమంగా తనిఖీలు నిర్వహించడం లేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ దాబాల్లో మద్యం తాగిన వాహనదారులు అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.







# విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయాలు

- **కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**పెద్దపల్లి, అక్టోబర్ 21(డీడీ9 వార్త)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, ఐపీఎస్ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసులు నిజమైన సేవా ప్రతీకలు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.

గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఆర్‌జీ1 జీఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆర్.ఐ. మల్లేశం సారథ్యంలో సాయుధ పోలీసులు "శోక్ శస్త్" నిర్వహించగా, అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించారు.

**కమిషనర్ మాట్లాడుతూ...**

ప్రజల సేవకోసం ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనీయులు. వారు చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, చిత్తశుద్ధి, నైతికత, నీజాయితీతో పని చేయడం ద్వారా మాత్రమే ప్రజల్లో విశ్వాసం నిలుస్తుంది. అమరవీరుల కుటుంబాలు పోలీస్ విభాగానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం. వారికి అవసరమైన సహాయం అందించేందుకు విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులకు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీలు ఎం. రమేష్, ఆర్. ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఇవో శ్రీనివాస్, మరియు రామగుండం కమిషనరేట్ పరిధి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బుల్లితెర నటి వర్షిని జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు



**పెద్దపల్లి, అక్టోబర్ 21(డీడీ9 వార్త)**

అక్టోబర్ 20వ తేదీ తన జన్మదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని కళామతల్లి ముద్దుబిడ్డ, బుల్లితెర నటి వరుమణి వర్షిని సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యేకంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె అభిమానులు కలిసి పేదింటి పిల్లలకు పాకెట్ మనీ, మిఠాయిలు మరియు పండుగ కానుకలు అందజేశారు. తబిత అనాథ పిల్లల ఆశ్రమం, రామగుండమందు చిన్నారులతో కలిసి వర్షిని దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పిల్లలతో కలిసి బాణాసంచా పేల్చి, కాకర వత్తులు, చిచ్చుబొట్లు, బుచక్రాలు వంటి పండుగ సామగ్రిని అందించి వారితో ఆనందంగా గడిపారు. చిన్నారులతో కలసి దీపావళి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, వారు బాగా చదువుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆశిస్తున్నట్లు వర్షిని తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్ గారు వర్షిని చేసిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అమరేందర్ , దయానంద, దామరి శంకర్ , సర్వేశ్ మాస్టర్ , అక్షర స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు, బుక్క అయ్యావారు సంఘం సభ్యులు, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులందరికీ వర్షిని ధన్యవాదాలు తెలిపారు. మీడియా ప్రతినిధులకు కూడా వర్షిని కృతజ్ఞతలు తెలుపుతూ, మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ నా వెంట ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.




# ఆశ్రమ పిల్లలతో దీపావళి సంబరాలు

- **ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్**

**పెద్దపల్లి, అక్టోబర్ 21(డీడీ9 వార్త)**

దీపావళి పండుగ సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమంలో ఉన్న నిస్సహాయ పిల్లలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పటాకులు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ పాల్గొని పిల్లలతో కలిసి దీపావళి పటాకులు కాలుస్తూ వేడుకల్లో ఆనందంగా గడిపారు.

ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ, "గత కొన్ని సంవత్సరాలుగా ఆశ్రమంలో ఉన్న పిల్లలకు వివిధ పండుగల సందర్భాల్లో సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది. వారికి తల్లితండ్రుల లేని లోటు కొంత మేర భర్తీ అవ్వడం మాకు ఆనందాన్ని ఇస్తుంది" అని పేర్కొన్నారు. పిల్లలు బాగా చదువుకొని మంచి స్థాయికి ఎదిగి దేశానికి సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

గోదావరిఖని కి చెందిన డ్యాన్స్ మాస్టర్ సర్వేష్ తో పాటు ప్రముఖ డ్యాన్సర్ వర్షిణి వరుమణి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో కలిసి దీపావళి పండుగను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. లెనిన్, ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ స్ఫూర్తి సేవా రత్న అవార్డు"కి డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య ఎంపిక

**పెద్దపల్లి, అక్టోబర్ 21(డీడీ9 వార్త)**




స్వచ్ఛంద సేవలలో విశేష కృషి చేసిన డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య ఆసియన్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 లో ప్రతిష్ఠాత్మకమైన భారతీయ స్ఫూర్తి సేవా రత్న అవార్డుకి ఎంపికయ్యారు. దాదాపు 60కి పైగా సేవా అవార్డులు అందుకున్న దేవి లక్ష్మీ నరసయ్య తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ప్రజా సేవను దేవుడిచ్చిన వరముగా భావిస్తూ పోలీసు ఉద్యోగాన్ని వదిలి తెలంగాణ సాధన కోసం పోరాడిన ఆమె, గత మూడు దశాబ్దాలుగా నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా (ఎన్జీవో) ప్రతి ఏడాది వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులను ఎంపిక చేసి ఈ అవార్డులను ప్రదానం చేస్తుంది. అదే విధంగా డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్యకు ఈ అవార్డును నవంబర్ 5వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందజేయనున్నారు. గత 30 సంవత్సరాలుగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించడం, పోలీస్ జీతం నుంచి పాఠశాలలకు ఫ్యాన్లు, కుర్చీలు, బల్లలు, పుస్తకాలు కొనుగోలు చేయడం, యువతకు ఉచిత క్రీడా సామగ్రి అందించడం, వేసవిలో చలివేంద్రాలు, చలికాలంలో దుప్పట్లు పంపిణీ, పేదలకు బట్టలు, బియ్యము పంపిణీ వంటి పలు



సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 78 సార్లు రక్తదానం చేసి, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, ఆపదలో ఉన్న వారికి తోడ్పడుతున్నారు. అందువలన ఈ అవార్డుకు దేవీ లక్ష్మీ నరసయ్యను ఎంపిక చేసినట్లు డాక్టర్ లయన్ ఆకుల రమేష్ వెల్లడించారు.

# యువతి యువకులకు ఉచిత శిక్షణ

**మంగపేట,అక్టోబర్ 21(డిడి 9వార్త)**

తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖకు చెందిన నమోదు పొందిన రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హత కలిగిన, నైపుణ్యం గల మరియు అర్ధ నైపుణ్యం గల యువతకు విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తోంది. ప్రస్తుతం జర్మనీలో ఆరోగ్య సంరక్షణరంగం,ముఖ్యంగా నర్సింగ్ రంగంలో ఉన్న అధిక డిమాండ్‌కి అనుగుణంగా, TOMCOM ద్వారా "Ausbildung Program" ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులు జర్మనీలో 3 సంవత్సరాల ఇంటర్నేషనల్ నర్సింగ్ డిగ్రీ పొందేందుకు అవకాశం కల్పించబడుతుంది. అభ్యర్థులు కోర్సు సమయంలో నెలకు సుమారు INR 1 లక్ష స్టైపెండ్ పొందగలుగుతారు. కోర్సు అనంతరం, జర్మనీలో నెలకు రూ.2 నుండి 3 లక్షల వరకు జీతంతో నర్సుగా శాశ్వత ఉద్యోగ అవకాశం ఉంటుంది.

**అర్హతలు:**

వయసు: 18 నుండి 28 సంవత్సరాల మధ్య

అర్హత: కనీసం 60% మార్కులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత

భాషా నైపుణ్యం: ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో 9 నెలల రెసిడెన్షియల్ జర్మన్ భాషా శిక్షణ (ఉచిత వసతి మరియు భోజనం)ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్న ఆసక్తిగల అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లను అక్టోబర్ 30, 2025 లోపు ఈ క్రింది ఇమెయిల్ చిరునామాకు పంపవచ్చు: tomcom.recruitmentmanager@gmail.com

సంప్రదించండి: 6302292450/9440051763వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in TOMCOM యాప్‌ను కూడా సందర్శించండి.ఈ అవకాశాన్ని తెలంగాణ యువత పూర్తిగా ఉపయోగించుకోవాలని TOMCOM విజ్ఞప్తి చేస్తోంది. పైన సూచించిన ప్రకారం ఈ జిల్లాల్లో నిరుద్యోగ యువతి యువకులకు తెలియజేయునది ఏమనగా పై కంపెనీల ద్వారా ఉద్యోగాలను పొందుటకు అవకాశం కలిపించినారు. కావున నిరుద్యోగ యువతి యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం పర్చుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ తుల రవి కోరుచున్నారు.



# ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలి

- **ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 21 (డిడి9 వార్త)**

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న గిరిజనేతరులపై 'భూ బదలాయింపు నియంత్రణ చట్టం' (LTR Land Transfer Regulation) కింద కేసు నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) డిమాండ్ చేసింది. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం కమ్మవీధి పరిధిలో సర్వే నెంబర్ 1 గల ప్రభుత్వ భూమి 1/70 చట్టానికి వ్యతిరేకంగా కొందరి గిరిజనేతరుల కబ్జాకు, ఆక్రమణకు గురవుతోందని ఏఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలని మల్లుదొర డిమాండ్ చేశారు. ఆ కబ్జాదారులు ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ విచ్చలవిడిగా స్థలాన్ని ఆక్రమించుకొని, అది తమ సొంత ఆస్తి అన్నట్టుగా అందులో గ్రావెల్ పోయిస్తూ చలామణి అవుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. "ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ప్రభుత్వ స్థలాలను కట్టబెట్టాలని చూస్తున్నారా? అధికారులు సమాధానం చెప్పాలి" అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఆదివాసులకు సర్వహక్కులు ఉన్నప్పటికీ, వారికి సెంటు భూమి పట్టా చేయాలంటే అధికారులు ఎన్నో ఆంక్షలు విధిస్తారని, కానీ ప్రభుత్వ స్థలాలు గిరిజనేతరుల కబ్జాకు దొంగ దారిన పాలవుతున్నా అధికారులు చూసీచూడనట్టు ఎందుకు వ్యవహరిస్తున్నారని మల్లుదొర నిలదీశారు. గిరిజనేతరుల అక్రమానికి గురవుతున్న ప్రభుత్వ స్థలాలను తక్షణమే ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలని, లేని పక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మల్లుదొర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోందె నారాయణ, సోడి శ్రీను, సత్తిబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి వైద్యం కోసం ఆర్థిక సహాయం

- **ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం, అక్టోబర్ 21 (డిడి9 వార్త):**

కళాశాలలో క్రీడలలో సాధన చేస్తూ ప్రమాదవశాత్తు కాలు విరిగిన విద్యార్థి వెలకం సంతోష్‌కు వైద్య సహాయం నిమిత్తం ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. మంగళవారం నాడు భద్రాచలంలోని తన ఛాంబర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, ఆర్లపెంట గ్రామానికి చెందిన వెలకం సంతోష్ తల్లిదండ్రులకు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంతోష్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల, గుండాలలో సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ప్రతిరోజు క్రీడల పీరియడ్లో లాంగ్ జంపింగ్ సాధన చేస్తుండగా అనుకోకుండా ప్రమాదవశాత్తు అతని కాలు విరిగిపోయిందనీ తెలిపారు. కూలి పనులు చేసుకుంటూ కుమారుడిని గురుకులంలో చదివిస్తున్నామని, వైద్య ఖర్చుల కోసం తమ వద్ద ఆర్థిక స్తోమత లేదని తెలియజేస్తూ సంతోష్ తల్లిదండ్రులు నాగరాజు, కుమారి ఐటీడీఏను అర్జీ ద్వారా అభ్యర్థించారు. వారి విజ్ఞప్తి మేరకు, ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 25,000/ (ఇరవై ఐదు వేల రూపాయల) చెక్కును ఆ బాలుడి తల్లిదండ్రులకు పీఓ బి. రాహుల్ అందజేశారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు సంతోష్‌కు సకాలంలో సరైన వైద్యం చేయించాలని సూచించారు.

అనంతరం విద్యార్థి సంతోష్‌తో మాట్లాడుతూ, సీఈసీ గ్రూప్ చదివిన విద్యార్థులు బాగా చదివి, గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3 కోచింగ్ తీసుకొని పరీక్షలు బాగా రాసి, మంచి ర్యాంకులు సాధించాలని, తద్వారా ఉద్యోగాలు సంపాదించుకుని, జీవనోపాధిని పెంపొందించుకుని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, గురుకులం ఆర్సీఓ అరుణకుమారి, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం...

**అక్టోబర్ 21 డి డి 9 వార్త**
**వెంకటాపురం (నూగురు).**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన షేక్ బాషా( 35) గోదావరిలో మునిగిపోయి మృతి చెందిన ఘటన విషాదం నేలగల్పింది. రెండు రోజులుగా కొనసాగించిన గాలింపు చర్యల అనంతరం మంగళవారం ఉదయం అతని మృతదేహం గోదావరి మడుగులో తేలి ఒడ్డుకు కొట్టుకు వచ్చింది.

వివరాల్లోకి వెళితే... భాష ఆదివారం నాడు గోదావరి మధ్యలోని లంకకు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తుండగా, లంక కింద భాగంలో ఉన్న లోతైన మడుగులో ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు స్థానికులు పడవల సాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. సిఐ ముత్యం రమేష్ ,ఎస్సై కొప్పుల తిరుపతిరావు నేతృత్వంలో రెండు రోజుల పాటు గోదావరిలో విస్తృతంగా శోధన చేపట్టారు. చివరికి మృతదేహం లభ్యమవడంతో పోలీసులు దానిని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. మృతుడు పేద కుటుంబానికి చెందినవాడైన షేక్ బాషా కు భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే ఏకైక ఆధారం అయిన భాష మృతి పట్ల గ్రామం అంతా శోకసముద్రంలో మునిగిపోయింది. బాధితకుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# బాణాసంచా దుకాణాల్లో అధికారి దందా

- **చలానా 800, తీసుకున్న లంచం 1500..**
- **18 షాపులకు 27వేలు వసూలు**
- **అనధికార దుకాణాలపై వేలల్లో దోపిడి..**
- **ఉన్నతాధికారులు ఫైర్ ఆఫీసర్ పై దృష్టి సారించాలి..**

**మణుగూరు, అక్టోబర్ 21, డిడి9 వార్త**

దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు బాణాసంచా కొనుగోళ్లలో తలమునకలై ఉంటారు. అయితే ఈ సందర్భాన్ని అదునుగా భావించిన అధికారి దోపిడీకి వేదికగా మార్చుకున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న లక్షల జీతభత్యాలు సరిపోదు అన్నట్టుగా దుకాణ దారుల నుండి మామూళ్ళు వసూలు చేసినట్లు సమాచారం. స్థానిక ఫైర్ ఆఫీసర్ పరిధిలో ఉన్న ప్రాంతంలో బాణాసంచా విక్రయ దుకాణాలకు అనుమతులు జారీ చేయడంలో అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. చట్టబద్ధంగా చలానా రూ.800 మాత్రమే ఉన్నప్పటికీ, ఒక్కో షాపు నుండి చలానా కాకుండా అదనంగా రూ.1500 వరకు లంచం వసూలు చేస్తున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. అశ్వాపురంలో 4 దుకాణాలు, మణుగూరులో 14, కాలనీలో 2 దుకాణాల నుండి ఒక్కో షాపు నుండి 1500 రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాక పినపాక మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్, జానంపేటలో అనధికారికంగా నడిపించిన దుకాణాల నుండి వేలల్లో వసూలు చేసినట్లు తెలుస్తోంది. ప్రజలు ప్రభుత్వానికి అందిస్తున్న ఆదాయపు పన్నుతో పనులు చేస్తున్న అధికారులు లంచాలు తీసుకుంటూ అడ్డగోలు దందాలకు తెర లేపుతున్నారు. అంతేకాక కొందరు బాణాసంచా వ్యాపారులు మణుగూరు ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న షాపుల్లో మిగిలిపోయిన సామాగ్రిని పొందుపరచుకొని సంవత్సరం మొత్తం వ్యాపారాలు చేస్తున్న వారిని పట్టించుకోకుండా వాటిపై దాడులు చేయకుండా వారి నుండి మామూళ్ళు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల భద్రతను కాపాడాల్సిన ఫైర్ విభాగం అధికారి స్వయంగా అక్రమ వసూళ్లలో పాల్గొనడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు తక్షణమే ఈ వ్యవహారంపై దృష్టి సారించి దర్యాప్తు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.









# డాక్టర్ల నిర్లక్ష్యానికి బలైన పసి ప్రాణం!!

- **స్కానింగ్ మిషన్ ఉన్నా... డాక్టర్ లేరు!**
- **సింగరేణి ఆస్పత్రి వైఫల్యం బహిర్గతం**

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గర్భంలోనే పసి ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన గోదావరి ఖని ప్రాంతంలో కలకలం రేపింది.

సెవెన్ ఎల్.బి కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు కొంపెల్లి లింగయ్య తన కూతురు సుప్రియను డెలివరీ కోసం సింగరేణి ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. గర్భిణి అనారోగ్య లక్షణాలు ఉన్నప్పటికీ, ఆమె పలు మార్లు ఉమ్మనీరు పోతుంది అని వైద్యులకు తెలిపినా పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు గర్భిణీ పరిస్థితిని చూసి హాస్పిటల్లో గొడవ చేయగా అప్పుడు స్కానింగ్ కోసం ఆమెను ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ రిఫర్ చేశారు కానీ, అప్పటికే గర్భం లోని శిశువు మృతిచెందినట్లు తేలింది.

ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాధిత కుటుంబ సభ్యుల తో కలిసి కొండ పర్తి సంజీవ్ కుమార్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ చాంబర్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ...

“ఒకే కుటుంబం —— ఒకే లక్ష్యం అని చెప్పే సింగరేణి యాజమాన్యం కార్మిక కుటుంబాల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం తీవ్రంగా ఖండనీయమైనది. 15 లక్షల వ్యయంతో స్కానింగ్ మిషన్ ఉన్నా రేడి యాలజిస్ట్ లేకపోవడం సింగరేణి వైద్య వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం” అని అన్నారు.

మాతృత్వం దేవుని వరం. ఆ వరాన్ని చిదిమేసిన బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. సూపరిండెంట్ డాక్టర్ అంబిక స్పందించి, సంబంధిత డ్యూటీ డాక్టర్ మరియు గైన కాలజిస్ట్‌పై సస్పెన్షన్ సిఫారసు ఉత్తర్వులు జారీ చేశారు.

తర్వాత ఘటనపై స్పందించిన ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ మరియు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి హాస్పిటల్‌కు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. జీఎం లలిత్ కుమార్, డైరెక్టర్ (పర్సనల్)తో మాట్లాడి, వెంటనే రేడియాలజిస్ట్‌లను హైర్ చేయాలని ఆస్పత్రి సూపరిండెంట్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# కోడి పందాల స్థావరాలపై .. ఆకస్మిక దాడి..

**అక్టోబర్ 21 డిడి 9 వార్త వెంకటా-పురం (నూగురు).**

ములుగు జిల్లా వెంకటా పురం మండలం తిప్పాపురం అటవీ ప్రాంతంలో విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం సాయంత్రం కోడిపందాల స్థావరా లపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పోలీసుల రాకను పసిగట్టిన పందెం రాయిల్లు ద్విచక్ర వాహనాలను వదిలి సమీప అడవు ల్లోకి పరారయ్యారు. ఈ దాడుల్లో 26 ద్విచక్ర వాహనాలు, మూడు కోడి పుంజులు, పందాలకు ఉప యోగించే కోడి కత్తులు ఎనిమిది, నలుగురు వ్యక్తులు, నాలుగు వేల రూపాయల నగదు నీ స్వాధీనం చేసుకున్నట్టు పోలీస్ అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు, ద్విచక్ర వాహనాలను సమీప ఆలుబాక పోలీస్ స్టేషన్ కి తరలించామని, ఈ ఘటనపై పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, కొప్పుల తిరుపతిరావు తెలిపారు.









# ఇవి రోడ్లే నా ఎమ్మెల్యే గారు..

- **గెలిచి రెండేళ్లు కావస్తున్న రహదారులను పట్టించుకోని పరిస్థితి..**
- **గుంతల రోడ్లపై ప్రయాణించలేక వాహన చోదకుల ఇబ్బందులు..**
- **మణుగూరు శివారులో పారేసిన చెత్త చెదారంతో గుంతలు నింపిన వైనం..**
- **ప్రతిపక్షాలు ప్రశ్నించిన, వార్తా కథనాలు రాసిన పట్టించుకోని ప్రభుత్వం**

**మణుగూరు, అక్టోబర్ 21, డిడి9 వార్త**

అధ్వానంగా మారిన ప్రధాన రహదారులు. మణుగూరు శివారు ప్రాంతం నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు గల రహదారి గుంతల మయంగా మారింది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వేసిన రహదారులు బొగ్గు లారీలు, ఇసుక లారీలు, బిటిపిఎస్ కు వెళ్లే భారీ వాహనాల కారణంగా రోడ్డు మొత్తం దారుణంగా తయారయ్యాయి. ఆటోలు, ద్విచక్ర వాహనాల దారులు ఆ రోడ్డు పై ప్రయాణించాలంటే ఇబ్బందులు గురవుతున్నారు. అంతేకాక బొగ్గు లారీలు ప్రమాదకరంగా ప్రయాణిస్తుండడంతో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న స్థానిక నాయకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోవడంపై వాహన చోదకులు మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రహదారులు మెరుగుపడతాయని ఆశించిన ప్రజలకు ఎమ్మెల్యే గారు ఇవి రహదారులైన అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రధాన రహదారి గుండా నిత్యం వందల కొద్ది వాహనాలు ప్రయాణిస్తున్న నేపథ్యంలో కనీసం వీటికి మరమ్మత్తులు చేయరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దసరా పండుగ ముందు మణుగూరు పాత కాటా వద్ద చెత్త తో కూడిన మట్టిని గుంతల్లో పూడ్చడంతో దుమ్ము ధూళి చెరి ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు ఎక్కు పెడుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వారి నాయకులకు గుంతల వద్ద నిలబడి సెల్ఫీలు దిగి ప్రచారం చేయాలని ఆదేశాలు జారీ చేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ నిధులు తీసుకు వచ్చి రోడ్లను వేయవలసిన నాయకులు ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతూ జాప్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు రోడ్లో నిర్మిం చాల్సిన సమయంలో కాంట్రాక్టర్లకు వత్తాసు పలికి ఉండడంతోనే ఇలాంటి అధ్వానంగా మారిన ప్రధాన రహదారులు. మణుగూరు శివారు ప్రాంతం నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు గల రహదారి గుంతల మయంగా మారింది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వేసిన రహదారులు బొగ్గు లారీలు, ఇసుక లారీలు, బిటిపిఎస్ కు వెళ్లే భారీ వాహనాల కారణంగా రోడ్డు మొత్తం దారుణంగా తయారయింది. ఆటోలు ద్విచక్ర వాహనాల దారులు ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే ఇబ్బందులు గురవుతున్నారు. అంతేకాక బొగ్గు లారీలు ప్రమాదకరంగా ప్రయాణిస్తుండడంతో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న స్థానిక నాయకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోవడంపై వాహన చోదకులు మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రహదారులు మెరుగు పడతాయని ఆశించిన ప్రజలకు ఎమ్మెల్యే గారు ఇవి రహదారులైన అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రధాన రహదారి గుండా నిత్యం వందల కొద్ది వాహనాలు ప్రయాణిస్తున్న నేపథ్యంలో కనీసం వీటికి మరమ్మత్తులు చేయరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఇటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు ఎక్కు పెడుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వారి నాయకులకు గుంతల వద్ద నిలబడి సెల్ఫీలు దిగి ప్రచారం చేయాలని ఆదేశాలు జారీ చేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి రోడ్లను వేయవలసిన నాయకులు ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతూ జాప్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు రోడ్లో నిర్మించాల్సిన సమయంలో కాంట్రాక్టర్లకు వత్తాసు పలికి ఉండడంతోనే ఇలాంటి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా ఉండడంతోనే రోడ్లు ఈ విధంగా తయారయ్యాయని ఆరోపణలు వినబడుతున్నాయి. త్వరగతిన మరమ్మత్తులు చేపట్టకపోతే టిఆర్ఎస్ నాయకులు రోడ్లపై బైఠాయించి ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు. రోడ్లు ఈ విధంగా తయారయ్యాయని ఆరోపణలు వినబడుతున్నాయి. త్వరగతిన మరమ్మత్తులు చేపట్టకపోతే టిఆర్ఎస్ నాయకులు రోడ్లపై బైఠాయించి ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మనిస్తుంది సీఆర్పీఎఫ్ డీఎస్పీ వెంకట కృష్ణ

- **పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా " మెగా రక్తదాన శిబిరం "**

**వెంకటాపురం నూగురు, అక్టోబర్ 21 (డిడి9 వార్త)**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. వెంకటాపురం పోలీస్ శాఖ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, చేయూత సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ డీఎస్పీ వెంకట కృష్ణ రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మనిస్తుంది" అని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం రక్తదానం తోనే సాధ్యమవుతుందని, యువత, విద్యార్థుల్లో రక్తదానంపై అవగాహన కల్పించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ రక్తదానం ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అర్పించారని కొనియాడారు.

**రక్తదానం గుండె సంబంధిత వ్యాధుల నుండి కాపాడుతుంది -- ట్రస్ట్ చైర్మెన్ కొప్పుల మురళి**

మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ, చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిదేం సాయి ప్రకాష్ లేకపోవడం బాధాకరమన్నారు. సమాజంలో ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు, తలసేమియా, సికెల్ సెల్ అనీమియా బాధితులకు, ప్రమాదాలలో గాయపడిన వారికి సకాలంలో రక్తం దొరక్క చాలా మంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదానం చేయడం వలన శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గి, ఐరన్ క్రమబద్ధీకరించి గుండె సంబంధిత వ్యాధులనుండి దూరం చేస్తుందని తెలిపారు. యువకులు రక్తదానం చేయడం వలన శరీరంలో కొత్త రక్తం చేరి ఉత్సాహంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ శిబిరంలో మొత్తం 31 మంది రక్తదానం చేశారని తెలిపారు.

అనంతరం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సీఆర్పీఎఫ్ డీఎస్పీ వెంకట కృష్ణ చేతులమీదుగా ప్రశంసా పత్రం, షీల్డ్, పండ్లను అందజేశారు. అలాగే, చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు చిదేం అయ్యప్ప, విజయ్ సూర్యలతో పాటు 5 గురు రక్తదాతలచే రక్తదానం చేయించిన వెంకటాపురం సీనియర్ జర్నలిస్ట్ సుద్దపల్లి సత్యనారాయణను మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి శాలువాతో సన్మానించి, షీల్డ్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ నరేష్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, సీఆర్పీఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు, చేయూత సేవా సంస్థ సభ్యులు చిడెం రవికుమార్, చిడెం అయ్యప్ప , బట్టి విజయ్ సూర్య, మధు, రావుల నాని, కొప్పుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.







# రిపోర్టర్ రాధాకృష్ణ మాతృమూర్తి సుభద్ర అకాల మరణం

- **నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**అశ్వాపురం, అక్టోబర్ 21 (డిడి9 వార్త)**

అశ్వాపురం మండలం, నెల్లిపాక గ్రామానికి చెందిన ప్రముఖ 'గంటారావు' దినపత్రిక రిపోర్టర్ శ్రీ పరుసబోయిన రాధాకృష్ణ గారి మాతృమూర్తి శ్రీమతి పరుసబోయిన సుభద్ర గారు ఈరోజు అకాల మరణం చెందారు. వారి ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు, ఓరుగంటి బిక్షమయ్య, ఇతర నాయకులతో కలిసి నెల్లిపాకలోని వారి ఇంటికి చేరుకున్నారు. దివంగత శ్రీమతి సుభద్ర గారి భౌతికకాయానికి ఓరుగంటి బిక్షమయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ నివాళులర్పణ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శులు తూము పెద్ద రాఘవులు, చెంచల రాము, వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, బీసీ మండల నాయకులు బచ్చువెంకటరమణ, బారాస్ సంపత్, కుంజ భాస్కర్, మానాది రాఘవులు తదితరులు పాల్గొన్నారు. రిపోర్టర్ రాధాకృష్ణ గారి తల్లి మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



# డైలీ వేజ్ వర్కర్లు గోడు ప్రభుత్వంకు కనిపించడం లేదా...?





- **ఇంకెంతకాలం కార్మికుల నోటికాడ బువ్వ గుంజుకుంటారు.**
- **గిరిజనుల ద్రోహి కాంగ్రెస్ ప్రభుత్వం**
- **హాస్టల్ వర్కర్ల జేఏసీ నాయకులు హీరాలాల్**
- **40వ రోజుకు చేరుకున్న డైలీవేజ్ హాస్టల్ వర్కర్ల నిరసన దీక్షలు**

**భద్రాచలం, అక్టోబరు 21 డిడి9 వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో సంక్షేమం గురించి మాట్లాడుతూ చేతల్లో గిరిజన ద్రోహదానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని హాస్టల్ వర్కర్ల జేఏసీ నాయకులు హీరాలాల్ అన్నారు.

భద్రాచలంలో మంగళవారం ఐటీడీఏ ఎదుట చేపడుతున్న నిరవధిక దీక్షల 40వ రోజు సమ్మెను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాది కాలంగా జీతాలు తగ్గించే జీవోను రద్దు చేసి మా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిరసనలు, ధర్నాలు, దీక్షలు, మంత్రులు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నా కనీస చలనం లేదని ఏ ప్రభుత్వమైనా కష్టం చేస్తున్న కార్మికుల జీతాలు పెంచుతుంది, లేదంటే ఉన్న జీతాలనైనా ఇస్తుంది కాని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మా కడుపుకొడుతూ ఉన్న జీతాలనే తగ్గించి మా ఉసురు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ ఎదుట 40 రోజులుగా దీక్షలు చేస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఇంకెంతకాలం మేము దీక్షలు చేసుకుంటూ ఉండాలి, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే ఆలోచన ఉందా లేదా అనేది స్పష్టమైన వైఖరి వ్యక్తపరచాలన్నారు.మా డైలీ వేజ్ వర్కర్లు గోడు కనిపించడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల్లో ఒకలా జీతాలు ఇస్తుంటే భద్రాచలం ఐటీడీఏ పీవో మాత్రం ఆ నిబంధనలు ఇక్కడ వర్తించవంటూ కాలయాపన చేస్తూ చర్చలకు పిలవకపోవడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. మాకు 30 ఏళ్లుగా ఆర్థిక శాఖకు తెలియకుండానే జీతాలు ఇచ్చారా ఆర్థిక శాఖ అనేది కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిందా అని ప్రశ్నించారు. ఇంతకాలం లేని అభ్యంతరాలు ఎప్పుడెలా వస్తున్నాయని ప్రభుత్వం వైపు నుంచి జరిగిన పొరపాట్లు ఉంటే శాఖపరంగా సరి చేయాలి కాని కార్మికుల జీతాలు తగ్గించి వారి నోటికాడి బువ్వను గుంజుకుంటారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే హాస్టళ్లలో డైలీవేజ్ వర్కర్లు లేక విద్యార్థులపై భారం పడి వారే వండుకొని తింటున్నారని, కొన్ని చోట్ల అసలు అన్నం వండకుండానే ఒక పూట పెడుతూ వారిని మరోపూట పస్తులుంచుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు, కార్మికులు పాల్గొన్నారు.



## వాజేడు లో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

**వాజేడు,అక్టోబర్ 21,(డిడి9 వార్త):**

మండలంలో విద్యా వనరుల కేంద్రం నందు ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు పార్ట్ 2 వివిధ పాఠశాలలకు మంగళవారం పంపిణీ చేయడం జరిగినట్లు మండల విద్యా శాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు అలాగే ఉల్లాస్ మెటీరియల్ ను ఎస్ఇఆర్పి ఏపిఎం సతీష్ కుమార్ సహకారంతో వాలంటీర్లకు సంబంధించిన మార్గ దర్శిని మరియు బ్రౌజర్స్ కి సంబంధించిన అక్షర వికాసం పుస్తకాలను పంపిణీ చేయడం జరిగినది.



## పారిశుద్య కార్మికులకు వస్త్రాల పంపిణీ

- **ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ**

**భద్రాచలం, అక్టోబరు 21 డిడి9 వార్త**

భద్రాచలంలోని జీయర్మఠం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి జన్మదినం సందర్భంగా పారిశుద్య మహిళ కార్మికులకు వస్త్రాలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 30 మంది పారిశుద్య కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీయర్మఠం అధ్యక్షులు వెంకటాచార్య, రామాలయం వేద పండితులు మురళీకృష్ణమాచార్యులు, పాకాల దుర్గాప్రసాద్, సూర్యనారాయణ, హరిచంద్రనాయక్, రాము పాల్గొన్నారు

## కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

- **- అరుణాచలం, పంచరామ క్షేత్రాలకు బస్సు సౌకర్యం**

**భద్రాచలం, అక్టోబరు 21 డిడి9వార్త**

కార్తీక మాసం సందర్భంగా దేశంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన అరుణాచలంతో పాటు ఏపీలో ఉన్న పంచారామక్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారమం, సామర్లకోట, అన్నవరంకు ప్రత్యేక ప్యాకేజీలపై సూపర్ లగ్జరీ బస్సులను నడపనున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డీఎం జోగయ్య తెలిపారు.

ఈ బస్సులు అక్టోబరు 26, నవంబరు 2, 9, 16 తేదీల్లో ఆదివారాలలో రాత్రి 8 గంటలకు బయలేరుతాయని పేర్కొన్నారు. పంచరామాలకు సూపర్ లగ్జరీ బసకు టికెట్ట ధర రూ.2150, పిల్లలకు రూ.1100 ఉంటుందని అన్నవరంకు పెద్దలకు రూ.720, పిల్లలకు రూ.410 ని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9390612253, 7382858084, 9959225987లో సంప్రదించాలని కోరారు.

# తెలంగాణ ఎమ్మెల్యే కోటా నిధులతో ఆంధ్రాలో రోడ్డు మరమ్మత్తులు

- **ఇసుక లారీల రాకపోకలపై ఏపీలో ఉద్రిక్తత**
- **భద్రాచలం ఎమ్మెల్యే జోక్యంతో సర్దుబాటు**
- **కన్నాయిగూడెం వద్ద గ్రామస్తులు, రాజకీయ నేతలతో మాట్లాడిన భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు;**
- **రూ. 30 లక్షలతో 8 కి.మీ రోడ్డు మరమ్మత్తులకు హామీ**
- **రోడ్డు మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ నిలిపివేత**

**భద్రాచలం, అక్టోబరు 21 డిడి9 వార్త**



భద్రాచలం మీదుగా ఇసుక లారీల రాకపోకల వల్ల దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని రోడ్డు మరమ్మత్తుల విషయంలో తలెత్తిన వివాదం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జోక్యంతో సర్దుమణిగింది. ఇసుక లారీలతో ధ్వంసమైన ఏపీలోని యటపాక నుంచి తూరుబాక వరకు ఉన్న 3 కి.మీ. భద్రాచలంచర్ల ప్రధాన రహదారిని తన ఎమ్మెల్యే కోటా నిధులతో తక్షణ మరమ్మత్తులు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో.. రెండు రోజులుగా ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న ఏపీలోని నాలుగు గ్రామాల ప్రజలు తమ ఆందోళనను విరమించారు.

తెలంగాణ ఇసుక లారీలు ఏపీలోని గ్రామాల మీదుగా వెళ్తుండటంతో శుక్రవారం రాత్రి నుంచి విపరీతమైన రద్దీ, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో శనివారం మధ్యాహ్నం నుంచి ఏపీలోని కన్నాయిగూడెం, చింతలగూడెం, సీతంపేట వద్ద టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ, సీపీఎం నాయకులతో పాటు స్థానికులు రోడ్డుకు ట్రాక్టర్లను అడ్డుపెట్టి ఆందోళనకు దిగారు. తాము సాధారణ వాహనాలను మాత్రమే అనుమతిస్తామని, ఇప్పటికే ధ్వంసమైన రోడ్లపై తిరగలేకపోతున్నామని వారు డిమాండ్ చేశారు.

ఆదివారం ఉదయం వరకు ధర్నా కొనసాగడంతో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వయంగా ఆందోళనకారుల వద్దకు వెళ్లి చర్చలు జరిపారు. ఇసుక లారీల వల్ల రోడ్లు పాడైపోవడంతో పాటు ధూళి కారణంగా వ్యాపారాలు సైతం చేయలేకపోతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యేను నిలదీశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు, తెలంగాణలోని తూరుబాక నుంచి వెంకటాపురం వరకు నూతన రహదారి మంజూరైందని పేర్కొన్నారు. ఆంధ్రాలో ఉన్న రోడ్డును తన కోటా నిధులతో తక్షణమే మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇందుకోసం రూ. 30 లక్షలు కేటాయించడం జరుగుతోందని, పనులు సోమవారం నుంచే కొనసాగిస్తామని తెలిపారు. ఈ హామీతో ఆందోళనకారులు ధర్నా విరమించారు. కాగా, రోడ్డు మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ఇసుక ఆన్‌లైన్ బుకింగ్‌ను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

# గిరిజన అభ్యుదయ భవనం, సమ్మక్క ఫంక్షన్ హాల్ ను వాడుకలోకి తేవాలి

- **గిరిజనాభ్యుదయ భవనం వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఐటిడిఎ పీఓ బి రాహుల్**

**భద్రాచలం అక్టోబర్ 21 డిడి9 వార్త**

" ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన అభ్యుదయ భవనం, సమ్మక్క సారలమ్మ ఫంక్షన్హాల్ను ఆదివాసీ గిరిజనులకు నామమాత్రపు రుసుంతో వివాహాది వేడుకలు, సభలు, సమావేశాలు నిర్వహించుకునేలా వాడుకలోకి తేవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. మంగళవారం ఈ రెండు భవనాలను పీవో రాహుల్ ఐటీడీఏ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ "సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత విశాలంగా నిర్మించి, అన్ని సౌకర్యాలు ఉన్న ఈ ఈ భవనాలను ఆదివాసీల కుటుంబాలు శుభకార్యాలకు ఉపయోగించుకునేలా సౌకర్యాలు సరిదిద్ది అవకాశం కల్పించాలన్నారు. అలాగే గిరిజనేతరులకు సైతం ఫంక్షన్లకు బుక్ చేసుకునేలా వీలు కల్పించాలని, ఈ సమయంలో గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజు, ఏవో సున్నం రాంబాబు, డీఈ హరీష్, టిఎ శ్రీనివాస్, పీఎంఆర్సీ పర్యవేక్షకులు కృష్ణార్జునరావు పాల్గొన్నారు.



# మేడిపల్లిలో ఘనంగా సదర్ సమ్మేళనం

**బోడుప్పల్,అక్టోబర్ 21,(డిడి9 వార్త)**

పిర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని మేడిపల్లి లో సదర్ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్ బండారి రవీందర్ మాట్లాడుతూ సదర్ సమ్మేళనం పండుగ పశు సంరక్షణలో తెలంగాణ రాష్ట్రం సాధించిన పురోగతిని ప్రతిబింబిస్తోందని, గ్రామీణ రైతాంగం, గోపాలకుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బత్తి సుమిత్ పాల్ రెడ్డి, మహేశ్వరం సందీప్ నేత, గాజుల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సిగ్నల్స్ కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన.
# జి పి ఫిల్డ్ అసిస్టెంట్



- *సిగ్నల్స్ లేని గ్రామాలలో ఈ కేవైసీ
- సిగ్నల్స్ కోసం పడిగాపులు కాస్తున్న ఉపాధి కార్మికులు
- ఇబ్బందులు ఎదురుకుంటున్న ఎఫ్ ఎలు

**మంగపేట, అక్టోబర్ 21(డిడి9వార్త)**

ఈ కేవైసీ ఎలక్ట్రా నిక్, నో, యువర్ కస్టమర్ అనే యాప్ ద్వారా ఉపాధి కూలీలను ఎఫ్ఏ మొబైల్ ద్వారా ఫోటో క్యాపచర్ చేయాలి

దీని వల్ల ఉపాధి కూలీలకు అన్నివిధాలుగా ఉపయోగ కరంగా ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సిష్టాన్ని తీసుకు రావడం జరిగింది, కాని కొన్ని గ్రామాలలో పూర్తిగా సిగ్నల్స్ లేక ఇంటర్నెట్ లేక ఉపాధిహామి కూలీలను ఈ కేవైసీ యాప్ ద్వారా ఫోటో క్యాపచర్ చేయుటకు ఫిల్డ్ అసిస్టెంట్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది, కొండాయి జిపి చల్పాక షాపల్లి కొన్ని గ్రామాలలో సిగ్నల్స్, ఇంటర్నెట్ సదుపాయాలు లేక ఈ కేవైసీవికార్యక్రమంలో భాగంగా ఫోటో క్యాపచర్ చేయుటకు ఇబ్బందిగా ఏర్పడుతుంది, గ్రామం లో ఉన్న ఉపాధి కూలీలను రిక్వెస్ట్ చేసి, సిగ్నల్స్ ఉన్న ప్రాంతానికి రావాలని మీము కోరగా,జంపన్న వాగు రూటు బాగులేదు రాలేము అని చెప్పడం జరుగుతుంది, గ్రామం లో ఉన్న వాటర్ ట్యాంకులు, స్కూల్ బిల్డింగ్స్ పైకి ఎక్కినా సిగ్నల్స్ రావడం లేదు. కావున సిగ్నల్స్ లేని గ్రామ పంచాయతీ లకు ఇంటర్నెట్ సదుపాయాలు కలిపిస్తారని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## రామాలయంలో హైకోర్టు న్యాయమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి యాగశాలలో సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

- భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి
- అంజన్నకు తమలపాకులతో ప్రత్యేక అర్చన
- చిత్త నక్షత్రం సందర్భంగా సుదర్శన హోమం

**భద్రాచం,అక్టోబరు 21 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తుహీన్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీతాయారు ఆలయంలో న్యాయమూర్తి తహీన్కుమార్కు వేద ఆశీర్వచనం అందజేసి, భద్రాద్రి దేవస్థానం తరపున జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవస్థానం ఈవో కె.దామోదర్రావు, తహసీల్దారు దనియాల రామకృష్ణ, ఆలయ ఏఈవో శ్రావణ్ కుమార్ ఉన్నారు. ఆదేవిధంగా రామాలయంలో మంగళవారంను పురస్కరించుకొని దాసాంజనేయస్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక ఆర్చన, పూజలు నిర్వహించారు. నిత్యకల్యాణ మండపంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు. అలాగే మంగళవారం సుదర్శన హోమం నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, ఇతర ప్రత్యేక పూజలను యాగశాలలో నిర్వహించారు.



# మేధావులతో కవిత భేటీ

- జనం బాట కార్యక్రమానికి సన్నాహాలు

**హైదరాబాద్,అక్టోబర్21,(డిడి9 వార్త):**

తెలంగాణ మేధావులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.

ఈనెల 25న ప్రారంభం కానున్న జాగృతి జనంబాట కార్యక్రమానికి ముందు, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణకు చెందిన ప్రముఖ మేధావులను కలుస్తూ, వారి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నాట్లు ఒక ప్రకటనలో తెలిపారు

ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం 'వీక్షణం' ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, క్షేత్రస్థాయి ఇబ్బందులు, సామాజిక-ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై చర్చ జరిగింది మేధావుల అభిప్రాయాలు, సూచనలు ప్రజా యాత్రలో ప్రతిఫలించేటట్లు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలియజేశారు. జాగృతి జనంబాట కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, ప్రజా స్వరాన్ని ప్రభుత్వానికి చేరవేయడమే లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు

